ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.6 । కనిష్ఠం 30.4



బుధవారం 3 ఏప్రిల్ 2024

రంజాన్ వేళలు

బుధవారం	గురువారం
ఇఫ్తార్ :	సహర్ :
సా. 6.34	ఉ. 4.46

ఎవడు ఒక సత్కార్యం చేస్తాడో అతనికి దానికి పదిరేట్లు ప్రతిఫలం అందుతుంది. ఎవడు పాప కార్యం చేస్తాడో దానంతటి శిక్షయే ఉంటుంది



పోరుకు సిద్ధం





బిచ్కుందలో సిబ్బందికి ఎన్నికల శిక్షణను ఇస్తున్న దృశ్యం

- లోక్‌సభ ఎన్నికలకు అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు
- పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి
- సిబ్బందికి మొదలైన ఎన్నికల శిక్షణ కార్యక్రమాలు
- జిల్లా వ్యాప్తంగా 5,048 మంది ఎన్నికల సిబ్బంది
- జిల్లా పరిధిలో 913 పోలింగ్ కేంద్రాలు
- లోక్‌సభ పరిధిలో మొత్తం ఓట్లు 16,33,075

కామారెడ్డి, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు. దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కాగా ఈనెల 18న నోటిఫికేషన్ వెలువడనుంది. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. కామారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని రానుంది. ఈ లోక్‌సభ పరిధిలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బంది పని చేయనున్నారు. ఎన్నికల పోలింగ్‌పై మరో 44 రోజుల సమయం ఉండగా అధికారులు ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ సజావుగా సాగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పోలీసులు సవాల్‌గా తీసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి చేపట్టాల్సిన ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా పోలింగ్ సిబ్బందికి ఆయా ప్రాంతాల్లో శిక్షణ తరగతులను మొదలు పెట్టారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను క్రోడీకరించి సిద్ధంగా ఉంచుకున్నారు. రెండో విడత ర్యాండమైజేషన్‌లో మండలాల ఎ ా రీ గ ా

కేటాయింపులు జరుపుతారు. ఈ రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేయనున్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చినప్పటికీ ఎవరికి ఏ పోలింగ్ కేంద్రాన్ని అలర్ట్ చేసిన విషయాన్ని పోలింగ్‌కు ఒకరోజు ముందుగానే వెల్లడించనున్నారు. సిబ్బందికి శిక్షణ పూర్తికాగానే ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా మొదటి విడతలో కలెక్టరేట్ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఈవీఎంలను ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి పని తీరును పరిశీలిస్తారు. ఆ తర్వాత వాటిని నియోజకవర్గాల వారీగా పంపిస్తారు. నియోజకవర్గాల్లోని స్థానిక స్ట్రాంగ్‌రూమ్‌లో రెండో విడత ర్యాండమైజేషన్ చేసి పోలింగ్‌కు ఒకరోజు ముందు కేంద్రాలకు తరలిస్తారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ అంతా ఆన్‌లైన్ ద్వారా జరుగుతోంది. ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నోటిఫికేషన్ వచ్చే 18 కంటే ముందు జరగనుంది. కాగా ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు గాను జిల్లా ఎన్నికల యంత్రాంగం విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గ్రామాలు, మండలాల్లో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటు ఆవశ్యకతపై వివరిస్తున్నారు.

913 పోలింగ్ కేంద్రాలు.. 548 మంది పోలింగ్ సిబ్బంది

జహీరాబాద్ లోక్‌సభ పరిధిలోని కామారెడ్డి జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 913 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ప్రొసీడింగ్ అధికారి, సహాయ ప్రొసీడింగ్ అధికారులతో పాటు మరో ఇద్దరు చొప్పున సిబ్బందిని నియమించనున్నారు. వీరితో



ఎల్లారెడ్డిలో..

పాటు నాలుగు నియోజకవర్గాలకు కలిపి 199 మైక్రో అబ్జర్వర్‌లను నియమించను న్నారు. ఈ లెక్కన జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలో మొత్తం 913 పోలింగ్ కేంద్రాలలో 5,048 మంది పోలింగ్ సిబ్బందిని నియమించనున్నారు. ఇందులో పీవోలు 1262 మంది, ఏపీవోలు 1262 మంది, ఓపీఓలు 2524 మంది ఉండనున్నారు.

లోక్‌సభ పరిధిలో 16,33,075 ఓట్లు

జహీరాబాద్ లోక్‌సభ పరిధిలోకి కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 16,33,075 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులవి 7,97,700లు ఓట్లు ఉండగా, మహిళలవి 8,33,951, థర్డ్ జండర్‌వి 63 ఓట్లు ఉన్నాయి. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,54,444 ఓట్లు ఉండగా పురుషులవి 1,22,264, మహిళలవి 1,32,014 ఓట్లు, థర్డ్ జండర్‌వి 20 ఓట్లు, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,22,698 ఓట్లు ఉండగా పురుషులవి 1,06,387, మహిళలవి 1,15,355 ఓట్లు, థర్డ్ జండర్‌వి 2 ఓట్లు, జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,02,079 ఓట్లు ఉండగా పురుష లవి 99,118, మహిళలవి 1,02,814 ఓట్లు, థర్డ్ జండర్ వి 9 ఓట్లు, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 1,95,694 ఓట్లు ఉండగా పురుషులవి 93,266, మహిళలవి 1,02,415 ఓట్లు, థర్డ్ జండర్‌వి 13 ఓట్లు ఉన్నాయి. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,73,071 ఓట్లు ఉండగా పురుషులవి 1,36,574, మహిళలవి 1,36,391 ఓట్లు, థర్డ్ జండర్‌వి 2ఓట్లు, ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,49,451 ఓట్లు ఉండగా పురుషులవి 1,22,031, మహిళలవి 1,27,364 ఓట్లు, థర్డ్ జండర్‌వి 8 ఓట్లు, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,35,678 ఓట్లు ఉండగా పురుషులవి 1,18,064, మహిళలవి 1,17,498 ఓట్లు, థర్డ్ జండర్‌వి 9 ఓట్లు ఉన్నాయి.

పంటలకు బోనస్ ఇవ్వాలి

- వడగండ్లు, కరువుతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- రైతులను ఆదుకోవాలంటూ కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నేతలు
- కలెక్టరేట్ వద్ద బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎక్కువ మందిని అనుమతించబోమని పోలీసుల వాదన

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 2: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు యాసంగిలో రైతులు పండించిన పంటలకు రూ.500ల బోనస్ ఇవ్వాలని, ఇటీవల అకాల వర్షాలు, వడగండ్లతో పంటలు దెబ్బతిన్నాయని మరికొన్నిచోట్ల కరువుతో ఎండిపోయాయని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, హన్మంత్‌షిండే, సురేందర్, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లతో పాటు బీఆర్ఎస్ ముఖ్యనేతలు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు తరలివచ్చారు. రాష్ట్రంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పండించిన పంటలకు బోనస్ ఇవ్వాలని, రైతుల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తు కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు బీఆర్ఎస్ నేతలు మంగళవారం వినతి పత్రం అందించారు. అంతకుముందు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు తరలిరావడంతో ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. అందరికి కలెక్టరేట్‌లోకి అనుమతించేది లేదని పోలీసులు తెలుపడంతో బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ మద్దతు ధర కంటే క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించారని ఇప్పటి వరకు అమలు చేయలేదని గత వానాకాలం పంటలకు ఇవ్వలేదని యాసంగి పంటలకు ప్రతీ క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.



బీఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

రైతులకు బోనస్ ఇవ్వకపోతే 6వ తేదిన ప్రతీ నియోజకవర్గ కేంద్రాల్లో ఒక రోజు దీక్షలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి రైతుల పక్షాన ఉందని, దేశంలో ఎవరు చేయని కార్యక్రమాలు మేమే చేసామని తెలిపారు. ఎన్నికల కోడ్‌తో రుణమాఫీ ఎలా చేసేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని ఎన్నికల కోడ్ వస్తుందని మీకు తెలియదా అని ప్రశ్నించారు. డిసెంబరు 9 నాడే 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారని కోడ్‌కు ముందే సంతకం చేసి అమలు చేసి ఉంటే ఆన్‌గోయింగ్ స్కీంకు కోడ్ అడ్డు వచ్చేది కాదని అన్నారు. రైతుభరోసా కింద ఎకరానికి 15 వేలు ఇవ్వలేదని కేవలం ఓట్ల కోసమే ఆడిన నాటకాలని అన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు

జిల్లాలో వెలుగు చూస్తున్న..
అక్రమ అసెస్‌మెంట్ నెంబర్ల జారీ!

- డాక్యుమెంట్ రైటర్లకు పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శుల పూర్తి సహకారం
- ఈ అక్రమ అసెస్‌మెంట్ నెంబర్ల జారీపై గ్రామాల్లో అధికారుల విచారణ?

భిక్కనూరు, ఏప్రిల్ 2: గ్రామ పంచాయతీ కార్యదర్శుల ప్రమేయం వారి యూజర్ ఐడీ పాస్వర్డ్ లేకుండానే అక్రమంగా అసెస్‌మెంట్‌లను జారీ చేసిన సంఘటనలు పలు మండలాల్లో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఈ అక్రమ అసెస్‌మెంట్‌ల నెంబర్ల జారీ చేయిస్తున్న డాక్యుమెంట్ రైటర్లకు ఆయా మండలాల్లోని పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకుని అసెస్‌మెంట్ నెంబర్ కావాలంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పలానా డాక్యుమెంట్ రైటర్‌ను కలిసినా పేరు చెబితే నీ పనైపోతుందంటూ సదరు డాక్యుమెంట్ రైటర్ ఇచ్చే కమీషన్ డబ్బుల కోసం పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వారి వద్దకు పంపిస్తూ అక్రమాలను ప్రోత్సహించడంతో పాటుగా ప్రభుత్వ ఆదాయాన్ని భారీగా గండీ కొడుతున్నారు. ఇలా జిల్లావ్యాప్తంగా ఉన్న పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సమీపంలో ఈ అసెస్‌మెంట్ దందాను కొనసాగిస్తున్న సదరు డాక్యుమెంట్ రైటర్లు ముందుగానే పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దావత్‌లు, మందు పార్టీలతో పాటుగా అసెస్‌మెంట్ కోసం తన వద్దకు పంపిస్తే ఇంత, రిజిస్ట్రేషన్‌కు పంపిస్తే ఇంత ఇస్తానంటూ కమీషన్ డబ్బులను ఆశచూపి వారిని మచ్చిక చేసుకుని, సబ్ రిజిస్ట్రార్‌కు నేను ఎంత చెబితే అంత మన మాట ఏది కాదనలేడంటూ గొప్పలు చెప్పుకుంటూ ఈ అసెస్‌మెంట్ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ దినదినాభివృద్ధి చెందుతున్నారు. భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో మండల అధికారులు ఈ అక్రమ అసెస్‌మెంట్ నెంబర్ల జారీ విషయంలో ఆరా తీయగా పలు కేసులు బయటపడినట్లు సమాచారం. ఒక్క భిక్కనూరు పట్టణంలోనే ఐదుకు పైగా ఇలాంటి కేసులు తమ దృష్టికి వచ్చాయని ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. భిక్కనూరు మండ లమే కాకుండా పలు మండలాల్లో మండల అధికారులు ఈ విషయంపై ఆరా తీయడంతో పాటుగా దీనిపై విచారణకు జిల్లా కలెక్టర్‌తో పాటుగా డీపీవో దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం.

'కాసులు కురిపిస్తున్న అసెస్‌మెంట్ దందా' కథనంపై సర్వత్రా చర్చ

'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో సోమవారం ప్రచురితమైనా కాసులు కురిపిస్తున్న అసెస్‌మెంట్ దందా కథనంపై ప్రజల్లో, జిల్లాలోని మండ పరిషత్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చర్చ మొదలైంది. అసలు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమేయం లేకుండా అసెస్‌మెంట్ నెంబర్ ఎలా జారీ అవుతుందని చర్చించుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఆయా మండలాల్లో ఏమైనా ఉన్నాయా అని ఆయా మండలాల ఎంపీడీవోలు ఆరా తీస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇప్పటి వరకు ఎవరెవరికి తమ ప్రమేయం లేకుండా అసెస్‌మెంట్ నెంబర్లు జారీ అయ్యాయో వారి గ్రామ పంచాయతీ పరిధిలో సరి చూసుకుంటున్న పరిస్థితి ఉంది.

అసలు కథ హైదరాబాద్ నుండేనా లేకా ఆపరేటర్ల ప్రమేయం ఏమైనా ఉందా?

అసలు ఈ అక్రమ అసెస్‌మెంట్ నెంబర్ల జారీ విషయంలో మండల పరిషత్ కార్యాలయాల్లోని ఆపరేటర్ల పనేనా లేకా హైదరాబాద్ నుంచే ఈ కథ నడుస్తుందా అని ఎంపీడీవోలు, ఎంపీవోలు ఆయా మండలాల్లో ఆరా తీస్తున్నారు. కొందరు ఆపరేటర్ల హస్తం ఉండొచ్చు కానీ ఎక్కువ స్థాయిలో హైదరాబాద్ నుంచే గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూజర్ ఐడీ పాస్వర్డ్ లేకుండా ఈ అసెస్‌మెంట్ నెంబర్లు జారీ అవుతున్నట్లు పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు అనుమానం వ్యక్తం చేస్తున్న పరిస్థితి.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

కలెక్టర్, డీపీవో దృష్టికి తీసుకెళ్తా..

- ప్రవీణ్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో, భిక్కనూరు

ఈ అక్రమ అసెస్‌మెంట్ నెంబర్ల జారీ విషయం తమ దృష్టికి వచ్చింది. భిక్కనూరు పట్టణంలో గత ఫిబ్రవరి కంటే ముందు వరకు గ్రామ పంచాయతీ ఈవో యూజర్ ఐడీ పాస్వర్డ్‌తో సంబంధం లేకుండా సుమారు ఏడు అసెస్‌మెంట్ నెంబర్లు జారీ అయినట్లు గుర్తించాం. ఇలా భిక్కనూరు మండలంలోని పలు గ్రామాల్లో సైతం జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీపీవో దృష్టికి తీసుకెళ్తా. ఈ అసెస్‌మెంట్ దందాలో భాగస్వాములై ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా అక్రమార్కులకు సహాయ సహకారాలు అందిస్తున్న వారిపై చర్యలు తప్పవు.

వేసవి సెలవులు ముగిసేలోగా
పాఠశాలల్లో మరమ్మతు పనులు చేయించాలి

- కలెక్టర్ జితేష్ వి.పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 2: వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అమలు, కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నీటి పారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మున్సిపల్, టీఎస్ డబ్ల్యుఐడీసీ, ప్యాకేజీ-9 ఈఈలతో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1013 పాఠశాల ల్లో అమ్మ ఆదర్శ పాఠశాల అమలు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్ఎం, మహిళ సంఘాల్లోని సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమి టీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో స్కూళ్లలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో అన్ని మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. జాతీయ బ్యాంక్‌లలో ఖాతాలు ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఈవో రాజు, పీఆర్ఈఈ సదాశివరెడ్డి, పరీక్షల విభాగం అధికారి లింగం, మండల విద్యాశాఖాధి కారి ఎల్లయ్య, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు

కూలీలకు అవగాహన కల్పించకుండా పనులు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ముగ్గురు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఉపాధి హామీ పనులకు కూలీలు తక్కువ సంఖ్యలో వస్తున్న గాంధారి, నస్రూల్లాబాద్, బిచ్కుంద మండలాల ఎంపీడీవోలు రాజేశ్వర్, గోపాల్, నీలావతికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని తెలిపారు. గ్రామస్థాయిలో కూలీలకు అధికారులు అవగాహన కల్పించి పనులకు ఎక్కువ సంఖ్యలో కూలీలు వచ్చేవిధంగా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలించి మరమ్మతులు చేయించాలని జూన్ 5లోగా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు.

పదేళ్లు బిజినెస్ కోసమే
పని చేసిన బీబీ పాటిల్

- నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశావు?
- బీబీ పాటిల్ కాదు బిజినెస్ పాటిల్
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు



ఎల్లారెడ్డి, ఏప్రిల్ 2: జహీరాబాద్ ఎంపీగా పది సంవత్సరాలుగా పని చేసి నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశావని ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా నియోజక వర్గాన్ని పాలించి పది ఊర్లో తిరగలేదని పేదలకు పది ఇండ్లు ఇవ్వలేదని పది మందికి బోర్లు వేయలేదని పది మందిని ఆదుకోలేదని ఏ మొహం పెట్టుకుని ప్రజలకు ఓట్లు అడుగుతావని అన్నారు. బీఆర్ఎస్ కారు బోల్తా కొట్టిందని కారు దిగి పువ్వు మీద కూర్చున్నంత మాత్రానా ప్రజలు నిన్ను నమ్మరని నువ్వు చేసిన అభివృద్ధి ఏమి లేదని, సొంత బిజినెస్ మీద ఉన్న ఆసక్తి ప్రజల మీద లేదని నియోజకవర్గంలో పట్టుమని పది ఊర్ల పేర్లు కూడా తెలియదని తెలుగు కూడా మాట్లాడటం రాని వ్యక్తి మన ఎంపీగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. గాంధారి మండలాన్ని దత్తత తీసుకుంటా నని చెప్పి మండలానికి చేసింది ఏమి లేదని, కరోనా సమయంలో ప్రజలకు చేసిన సహాయం ఏమి లేదని, అభివృద్ధిని పట్టించుకోక 50 కోట్ల నిధులు వెనక్కి వెళ్లాయని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని అభివృద్ధి చేయని బీబీ పాటిల్‌కు డిపాజిట్ కూడా దక్కకుండా ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని పేర్కొన్నారు.


SHATTERING RECORDS అల్లుంటది మనతోని నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ఈనెల 5న బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం
శివశక్తి 70ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి

అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
BR హైటెక్ - మాదాపూర్
వెంకట్రామ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
శ్రీరాములు 70 - మూసాపేట్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
శివరంజని 70 - ఇస్నాపూర్
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్
(Fully Renovated Latest Equipment Sound System తో ప్రారంభ చిత్రం)
కృష్ణ సినిమా - ఆలియాబాద్
నర్తకి 70ఎంఎం - అల్వాల్
మహేశ్వరి 70 - మహేశ్వరం
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
వెంకటసాయి 70 - కీసర
సంపూర్ణ 70 - వనస్థలిపురం
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
వైజయంతి 70 ఎ/సి - నాచారం
ఆర్తి టాకీస్ - సంఘీనగర్
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ
విజేత 70 ఎ/సి - బోరబండ
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
వెంకటరమణ - తల్లాడ
రుచిత - కారేపల్లి
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
కరీంనగర్
మమత - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
మల్టీప్లెక్స్ - గద్వాల్
రవి 70 - నాగర్‌కర్నూలు
శివసాయి 70 - ఐజా
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జన్నారం
శ్రీనివాస - చెన్నూర్

ఈనెల 5న బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి. ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
GLOBAL CINEMAS LLP

రాజంపేటలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

రాజంపేట, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆర్‌బీఎస్‌కే రాష్ట్రీయ బాల స్వస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు వైద్యుడు హరీష్‌గౌడ్ తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు రాకుండా పలు సూచనలు చేశామని తెలిపారు. ఇందులో డాక్టర్ దివ్యభారతి, నీరజ, ప్రధానోపాధ్యాయులు విజయ నిర్మల, ఆశవర్కర్ షామీమ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI THEATRES
జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP
మరియు మీ అభిమాన థియేటర్లలో

బోర్డులే ఘనం.. వసతులు శూన్యం

● గ్రామీణ క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితం ● కనీస అవసరాలు కరువు ● ఆటవస్తువులు లేని క్రీడామైదానాలు ● నిర్వహణ కొరత



చేతన్‌నగర్‌లో స్వాగత తోరణానికి పరిమితమైన క్రీడా ప్రాంగణం


కింద పడిన క్రీడా పరికరాలు



సుద్దులంలో అలంకరప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణం

కోటగిరి,ఏప్రిల్ 2: క్రీడకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితం అయ్యాయి. కనీస వసతులు లేకుండా ఉన్నాయి. కొన్ని చోట్ల స్థలాలు దొరకక ఇబ్బందులు ఎదురవ్వగా స్థలం ఉండి క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిన చోట నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారింది. ఆటలకు సంబంధించిన సామగ్రి పూర్తిస్థాయిలో సమకూర్చకపోవడంతో క్రీడాకారులు అటు వైపు వెళ్లడం లేదు.

● ప్రారంభ ఆర్భాటమే..

ఉపాధి హామీ కింద ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలను ఆర్భాటంగా ప్రారంభించారు. ఆ తర్వాత పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రాంగణాలు ఎవరికి ఉపయోగం పడడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో జిల్లాలో ఆగమేఘాలపై భూములను చదును చేసి ఆటస్థలాల పేరుతో బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర కోర్టులు పెట్టి అవసరమైన సామగ్రిని అందించాలి. కాని అవి ఎక్కడ కనిపించడం లేదు. క్రీడా ప్రాంగణాలు గోతులు, గడ్డి, పిచ్చి మొక్కలు మొలచి దర్శనం ఇస్తున్నాయి.

● నత్త నడకన పనులు

జిల్లా వ్యాప్తంగా 530గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటిలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకు 20గుంటల వరకు స్థలం కేటాయించాలని సూచించింది. స్వాగత తోరణం, పరికరాలు, ఇతర ఖర్చులకు రూ.50వేలు, చదును చేయడం, ఇతర ఖర్చులకు లక్ష వరకు మంజూరు చేశారు. జిల్లాలో వందలాది పంచాయతీల్లో స్థలాలను గుర్తించారు. కొన్నింటిలో పనులు చేపట్టారు. మరి కొన్ని చోట్ల పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైనవి నత్త నడకన కొనసాగుతున్నాయి. ఆటల సామగ్రి ఎక్కడ అందుబాటులో ఉంచడం లేదు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

● కోటగిరి ఉమ్మడి మండలంలో 28గ్రామ పంచాయతీలు ఉండగా 16గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారు. 12గ్రామాల్లో స్థల సమస్యతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయలేదు. కొన్ని చోట్ల క్రీడా పరికరాలు మూలనపడ్డాయి. మరికొన్ని చోట్ల వాటి ఊసే లేకుండా పోయింది. స్వాగత తోరణాలకే క్రీడా ప్రాంగణాలు పరిమితయ్యాయి.

వినియోగంలోకి తీసుకువస్తాం



కోటగిరి మండలంలో 16క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశాము. మిగిలిన చోట్ల స్థల సమస్యతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం కొన్ని క్రీడా ప్రాంగణాల్లో యువకులు అవసరమైన వాలీబాల్, క్రికెట్, ఖోఖో కిట్లను అందించాము. కొన్నింటిని వినియోగంలోకి తీసుకువచ్చాము. మిగిలిన వాటిని పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతాం.

మనోహర్ రెడ్డి, ఎంపీడీవో, కోటగిరి

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవీపేట,ఏప్రిల్2: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం బీజేపీ బోధన్ నియోజకవర్గం మహిళ మోర్చా ఇన్‌చార్జి సరిత ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మండలంలోని నాళేశ్వర్, తుంగిని, నిజాంపూర్, లింగాపూర్, బినోల గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు, మహిళ సంఘాల సభ్యులకు ఈ అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికలలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సరిన్, ఎంపీటీసీ రాధ, తదితరులున్నారు.

మోర్తాడ్‌లో వీడీసీ అధ్యక్షుడిగా జక్కం అశోక్

మోర్తాడ్, ఏప్రిల్2: మోర్తాడ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా జక్కం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతీ ఏడాది ఉగాది పర్వదినాన ప్రతి ష్ఠాత్మకంగా జరిగే వీడీసీ అధ్యక్ష పదవికి మంగళవారం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జక్కం అశోక్, ఉపాధ్యక్షుడిగా నూ తుల రాజేందర్, కోశాధికారి దడివే అశోక్, కార్యదర్శి పుప్పాల రాజ్ వి ఠల్, ఉపకార్యదర్శిగా కడపటి రాజేశ్వర్, చెక్‌పవర్ జక్కం పృథ్వీరాజ్, సలహ దారుడిగా దొమ్మటి హరీష్‌గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆల య పూజరి ప్రవీన్ చారి నూతన అధ్యక్షుడు, కమిటీ సభ్యులకు శాలువ వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల సభ్యులు, పెద్దమను షులు, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మొనయ్య సేవలు మరువలేనివి

రెంజల్,ఏప్రిల్2: కమ్యూనిజం ద్వారానే పేద ప్రజల బతుకులు మారుతాయని నమ్మిన కామ్రేడ్ వన్నెల మొనయ్య సేవలు మరువలేనివని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్ అన్నారు. సోమవారం కామ్రేడ్ మొనయ్య అనారోగ్యంతో స్వగ్రామం తాడ్‌బిలోలిలో మృతి చెందడంతో మంగళవారం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్న సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్, బి.మల్లేష్, ఒడ్డెన్న నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల బతుకులు మారాలంటే కమ్యూనిజం ద్వారానే మారుతాయని నమ్మిన కామ్రేడ్ మొనయ్య పార్టీ సిద్ధాంతాలు నమ్ముతూ పార్టీలో 40ఏళ్లు ఆయన చేసిన సేవలు మరిచిపోలేమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఎదిగిన తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజాసేవకే అంకితమయ్యారని వారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నసీర్, సాయిలు, నాగన్న, తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

ఇందల్వాయి, ఏప్రిల్ 2: ఇందల్వాయి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘ సభ్యులు 60 కుటుంబాలకు చెందిన సభ్యులు మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్ తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వీరు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో ఒకరి ఆత్మహత్య

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్‌పూర్ కి చెందిన ప్రవీణ్(46) గత రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యా చేసుకున్నాడని ఎస్సై మహేశ్ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై తెలిపారు







ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలి : ఆర్డీవో

బోధన్‌రూరల్,ఏప్రిల్2: ఎన్నికల నియమ, నిబంధనలు తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని బోధన్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఇందూర్ బీఈడీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు రెండోరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కలిగిఉండాలని సూచించారు. పోలింగ్ నిర్వహించే విధానంతో పాటు సంబంధిత శిక్షణలో భాగంగా పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల నియమ, నిబంధనలపై ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. మాక్ పోలింగ్, ఈవీఎం, వీవీప్యాట్, డ్రా బాక్స్‌ల నుండి మాక్ పోల్ స్లిప్పులను తీసివేయడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ వరుణ్‌లతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల నిబంధనలపై శిక్షణ ఇస్తున్న ఆర్డీవో

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

● పదేళ్లుగా బీజేపీ సర్కార్ 2లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు ● డిచ్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణ

● కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఇచ్చిన 6గ్యారెంటీలను అమలు చేసి ప్రతిపక్షాల నోర్లు మూయించిందని రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డిచ్‌పల్లి కేఎన్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతిరెడ్డి కోరిక మేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గడిచిన 3నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేరుస్తు ముందుకు సాగుతోందని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ.3వేల ఇళ్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో చేదోడు వాదోడుగా నిలిచిన కార్యకర్తలకు, నాయకులకు న్యాయం చేస్తామని కార్యకర్తలు, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేల ప్రచారం నిర్వహించాలని కోరారు. పదేళ్లుగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న అర్వింద్ ధర్మపురి చేసిన అభివృద్ధి శూన్యమని పసుపు బోర్డుకు బాండు పేపర్ రాసి ఇచ్చిన అర్వింద్ మాటాలు జిల్లా ప్రజలు విశ్వసించే ప్రసక్తే లేదన్నారు. తాను 6సార్లు జగిత్యాలలో శాసన సభ్యుడిగా గెలుపొందడంతో ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి టికెట్ ఇచ్చిందని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ఓడించాలని, కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేయలన్నారు. గతపదేళ్ల కాలంలో కమిషన్ల కోసం కక్కుర్తి పడి రూ.38వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకుతిన్నారని ఆయన ఆరోపించారు. గల్ఫ్ కుటుంబాలు, బీడీ కార్మికుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని, బీడీ కార్మికులకు ఏలాంటి ఆక్షలు లేకుండా పెన్షన్ సౌకర్యం కల్పిస్తామ న్నారు. బీజేపీ మోదీ ప్రభుత్వం గడిచి న పదేళ్లుగా ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని 2014 లో 400 రూ. ఉన్న గ్యాస్ సిలిండర్ 2024 లో రూ.1200 లకు కేంద్రం పెంచిందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రైతులు సోమరిపోతులు అవుతారని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అంటుందని,కానీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లక్ష రూపాయల రుణమాఫీ చేస్తుందని తెలిపారు. మూత పడిచిన చక్కర ఫ్యాక్టరీలను తాము తెరిపిస్తామని రాష్ట్ర ప్రభుత్వం కమిటీ కూడా వేసిందన్నారు. ఈ నెల 6న హైదరాబాద్‌లోని తుక్కు గూడలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభ ను కార్యకర్తలు విజయవంతం చేయలన్నారు.


డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

● ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కార్యకర్తలు గొడవ

డిచ్‌పల్లిలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణకు దిగారు. మంగళవారం జిల్లాలోని డిచ్‌పల్లిలో గల కేఎన్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లోని నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి గొడవకు దిగారు. తాము 20ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి పని చేశామని.. అయితే బీఆర్ఎస్‌లో పనిచేసి కాంగ్రెస్‌లోకి చేర్చుకున్న ధర్మారం గ్రామానికి చెందిన సాయి ప్రసాద్‌ను స్టేజీ పైకి పిలవడాన్ని పలువురు నాయకులు అడ్డుకున్నారు. దీంతో రెండు కాంగ్రెస్‌లోని రెండు వర్గాల కార్యకర్తలు ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడ్డారు. దీంతో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి జోక్యం ఇరు వర్గాల కార్యకర్తలను సముదాయించడంతో.. వివాదం సద్దుమణిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి, పార్టీ ప్రతినిధులు అమృతాపూర్ గంగాధర్, పొలసాని శ్రీనివాస్, కంచెట్టి గంగా ధర్, గడీల రాములు,న్యాస రాజేశ్వర్, డాక్టర్ షాదుల్ల, ముల్లంగి నర్సయ్య, రాంచందర్‌గౌడ్, పులి వెంకటేశ్వరరావు, రాధక్రిష్ణ, వాసుబాబు, మోహన్‌రెడ్డి, గోపాలం విద్యాసాగర్ రావు, శేఖర్ గౌడ్, కేశ వేణు, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పోలీసు స్టేషన్ నుంచి తప్పించుకున్న ఇద్దరు అనుమానితులు

● గాలిస్తున్న పోలీసులు

ఖిల్లా,ఏప్రిల్ 2 : జిల్లా కేంద్రంలోని ఆరవటౌన్ పోలీసు స్టేషన్ నుంచి ఇద్దరు అనుమానితులు సోమవారం అర్ధరాత్రి తప్పించుకున్నట్లు తెలిసింది. ఒక దొంగతనం కేసులో వీరిని విచారణ చేసేందుకు పోలీసులు తీసుకొచ్చారు. కాగా అర్ధరాత్రి తర్వాత ఇద్దరు పోలీసుల కళ్లుకప్పి పారిపోయారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అదుపులో ఉన్న వారిలో ఒకరు మహారాష్ట్ర నాందేడ్‌కు, మరోకరు నగరానికి చెందిన వారుగా పోలీసులు తెలిపారు. వీరిని వెంటనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

బోధన్‌రూరల్,ఏప్రిల్2: బెల్లాల్ గ్రామానికి చెందిన వనమాలి శ్యామ్(35)అనే వ్యక్తి సోమవారం అర్ధరాత్రి ఇంట్లో రేకుల రాడ్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

కోటగిరి,ఏప్రిల్2: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పీఆర్‌టీయూ నాయకులు ఇల్తెపు శంకర్ పేర్కొన్నారు. పొతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కొల్లూర్ వెంకట సుబ్బారావు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పీఆర్‌టీయూ నాయకులు శంకర్ ముఖ్య అతిథిగా హజరైన మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేసిన వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. 39ఏళ్లుగా సుబ్బారావు ఎంతో సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కారు చెట్టుకు ఢీకొని మహిళ మృతి

● మరో నలుగురికి తీవ్ర గాయాలు ● ధర్మాబాద్‌కు కారం కోసం వెళ్లి వస్తుండగా ఘటన ● అతి వేగమే ప్రమాదానికి కారణం

నవీపేట, ఏప్రిల్ 2 : నిజామాబాద్ జిల్లా నవీపేట పోలీసు స్టేషన్ పరిధిలోని జగ్గారావు ఫారం సమీపంలో మంగళవారం కారు అతి వేగంతో చెట్టును ఢీకొన్న ఘటనలో ఒక మహిళ మృతి చెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ నగరంలోని కోటగల్లీకి చెందిన కౌమూరి సుదర్శన్ తన కారును అద్దెకు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం ఉదయం సుదర్శన్ తన భార్య సులోచనతో పాటు తమ ఇంటి పక్కన ఉన్న కవిత, శారద, అనిత అనే ముగ్గురు మహిళలతో కలిసి మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు ఎండుకారం పట్టించేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో నవీపేట- జానకంపేట మధ్యన గల జగ్గారావు ఫారం సమీపంలో కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురు తీవ్రంగా గాయపడగా బాధితులను 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలో తీవ్రంగా గాయపడిన కౌమూరి సులోచన(52)మృతి చెందింది. సుదర్శన్‌తో పాటు కవిత, శారద, అనితలు సైతం తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వీరంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా.. ప్రమాదానికి అతి వేగమే కారణమని తెలుస్తోంది. డ్రైవర్ సుదర్శన్ నిర్లక్ష్యంగా కారును నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. మృతురాలు సులోచన కుమారుడు మనీష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు.


ప్రమాదం జరిగిన దృశ్యం

ఆర్టీసీ ద్వారా భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాలు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 2: తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ నిజామాబాద్ రీజియన్ భద్రాచలం సీతారాముల తలంబ్రాలను నేరుగా ఇంటికి పంపించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా బుక్ చేసుకున్న భక్తులకు ఇంటి వద్దకే నేరుగా అందించనుంది. ఈ కళ్యాణ తలంబ్రాలకు ప్యాకెట్‌కు కేవలం రూ.151 ఆన్‌లైన్ ద్వారా లేదా సమీపంలో ఉన్న ఆర్టీసీ కార్గో బుకింగ్ ద్వారా చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ రీజియన్ మేనేజర్ జానిరెడ్డి తెలిపారు.నిజామాబాద్ డిపో-1 9154298727,డిపో-27396889496, ఆర్మూర్ 9550232626, బోధన్ 9014296638, బాన్సువాడ 9154298729, కామారెడ్డి 9154298730 నెంబర్లను సంప్రదించి బుక్ చేసుకోవాలని కోరారు.

హనుమాన్ మాలధారణ చాలా పవిత్రమైనది


హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్2: హనుమాన్ మాలధారణ చాలా పవిత్రమైనదని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్ అన్నారు. నిత్యం హనుమాన్ చాలీసా పటిస్తే కోరిన కోర్కెలు నెరవేరి సకల శుభాలు కలుగుతాయన్నారు. 21రోజుల మాలధారణ వేసుకునే కార్యక్రమం పూర్తయిందన్నారు. హనుమాన్ స్వాములు నిత్యం నిష్టగా ఉంటూ హనుమాన్ చాలీసా పటిస్తూ లోక కల్యాణం కోసం ప్రత్యేక పూజలు చేపట్టాలన్నారు. హిందువులు ప్రతిరోజు హనుమాన్ మందిరం ఆలయ ప్రదక్షిణ చేయాలని దీని వల్ల అరిష్టాలు తొలగి సకల శుభాలు కలుగుతాయన్నారు. గురుస్వామి దొడ్ల రవీందర్ రెడ్డి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ స్వామి, ప్రవీణ్ రెడ్డి స్వామి, ఆదిత్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ శవం చెరువులో లభ్యం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2: మండలంలోని ఘన్‌పూర్ రాజరాజేశ్వర చెరువులో మంగళవారం మధ్యాహ్నం 40-45 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని మహిళ శవం గ్రామస్థులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారని ఎస్సై మహేశ్ ప్రకటనలో తెలిపారు.గ్రామస్థుల పిర్యాదు మేరకు శవా న్ని పంచనామా చేసి పోస్ట్ మార్టం కోసం జిల్లా ఆస్పత్రికి శవాన్ని తర లించ మన్నారు.శవాన్ని గుర్తించలంటే డిచ్‌పల్లి పోలీసులను సంప్రదిం చాల న్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ పనుల పరిశీలన

మోపాల్, ఏప్రిల్ 2: గ్రామాల్లో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను ఎంపీడీవో లింగం మంగళవారం పరిశీలించారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు నీడవసతి, నీటి వసతి కల్పించాలన్నారు. ప్రతి కూలీకి రూ.150 పడే విధంగా చూడాలని కోరారు. ప్రతి గ్రామంలో ఉపాధి లేదని అనకుండా కూలీలందరికి ఉపాధి హామీ పనులను కల్పించాలన్నారు.

పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

ఇందల్వాయి, ఏప్రిల్ 2: ఇందల్వాయి మండలంలోని వెంగల్‌పాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం పశుసంర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి గంగాప్రసాద్ తెలిపారు. గ్రామంలోని సుమారు 800 ఆవులకు, గెదెలకు ఉచిత టీకాలు వేశామని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రతి పాడిరైతులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తిరుపతి, రాజు, సుజాత, పోశెట్టి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిప్పాపూర్‌లో పీడీఎస్ బియ్యం పట్టివేత

భిక్కనూరు, ఏప్రిల్ 2: భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని భిక్కనూరు పోలీసులు మంగళవారం పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. భిక్కనూరు ఎస్సై సాయి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వీరమని శ్రీను బాబు తన ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు దాడి చేసి అక్రంగా నిల్వఉంచిన 18.64క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయ్యడం జరిగిందని ఎస్సై తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జంగంపల్లి గోదాంకు తరలించామన్నారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రంగా నిల్వ ఉంచిన, సేకరించి రవాణా చేసిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది పాల్గొన్నారు.

వజ్జెపల్లి గ్రామ అభివృద్ధికి కృషిచేయాలి

సదాశివనగర్,ఏప్రిల్ 2:మండలంలోని వజ్జపల్లి గ్రామ అభివృద్ధికి కృషిచేయాలని వజ్జపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు విన్నవించకారు. మంగళవారం మండలంలోని భూంపల్లిలో బాధితకుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రతీ కార్యకర్తను తాను మర్చిపోకుండా కాపాడుకుంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు.అనంతరం వజ్జెపల్లి గ్రామస్థులు గ్రామసమస్యలను ఎమ్మెల్యేదృష్టికి తీసుకురాగా తప్పకుండా కృషిచేస్తానని తెలిపారు.

నోరూరిస్తున్న హలీం

● రంజాన్ మాసంలో ప్రత్యేక వంటకం
● మార్కెట్‌లో హలీంకు భలే గిరాకీ

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 2: పవిత్ర రంజాన్ మాసం వచ్చిందంటే చాలు హలీంకు ప్రత్యేకంగా ఎంతో గిరాకీ ఉంటుంది. రంజాన్ మాసంలో రోజు ఉపవాసం ఉన్న ముస్లింలు ఇఫ్తార్ వేళల్లో తీసుకునే ఆహారానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. దీంతో ఎల్లారెడ్డి పట్టణంలో హలీం సెంటర్లు బిజీగా మారాయి. ముస్లింలే కాకుండా ప్రతీ ఒక్కరికి దీని రుచి చూడాలని కొందరు కొత్తగా ట్రై చేసేవారు, మరికొందరు ఎంతో కాలంగా దీని రుచిని అస్వాదించేవారు మరికొందరు హలీంకు ఇష్టపడేవారు ఎక్కువగానే ఉంటారు. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ఉన్న హలీం బట్టీల వద్ద రోజు జనాలతో రద్దీగా మారాయి.



గిరాకీ పెరిగింది

● షేక్ హైమద్, ఎల్లారెడ్డి

రంజాన్ సీజన్ కావడంతో హలీం, బిర్యానీ, శవర్మ, రుమాల్, రోటీలకు గిరాకీ ఉంటుంది. రంజాన్ మాసం పూర్తయ్యే వరకు చాలా మంది స్థాని కులే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి కూడా వచ్చి హలీం తినడానికి ఆసక్తి చూపుతున్నారు.



ఎంతో రుచికరంగా ఉంది

● మహమ్మద్ గౌస్, ఎల్లారెడ్డి

రంజాన్ నెలలో లభించే హలీం ఎంతో రుచికరంగా ఉంటుంది. రంజాన్ మాసం ప్రారంభం నుంచి ఇక్కడ హలీం తింటున్న ఇతర వంటకాలు కూడా లభిస్తుండడం చాలా సంతోషంగా ఉంది. అందరికీ అందుబాటులో ఉండటంతో ఆసక్తి పెరిగింది.



హలీంను తయారు చేస్తున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో హలీం)

తయారీ విధానం ఇలా..

పరిశుభ్రమైన మాంసం, స్వచ్ఛమైన నెయ్యి, గోధుమలు, పిస్తా, కాజు, బాదం, కిస్మిస్, మిరియాలు, లవంగాలు, యాలకులు, గసాలు తదితర దినుసులు వేసి సుమారు 12 గంటల పాటు ఉడికించి తయారు చేయటం దీని ప్రత్యేకత. ఇది కేవలం రంజాన్ మాసంలో మాత్రమే లభ్యమయ్యే ప్రత్యేక వంటకం ఇది

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

లింగంపేట, ఏప్రిల్ 2: మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో బుధవారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఏడీఈ తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కార వేదికలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ అధికారులు రామకృష్ణ, కిషన్, రాజాగౌడ్‌లతో పాటు అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.



భిక్కనూరులో బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు

భిక్కనూరు, ఏప్రిల్ 2: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాల్యవివాహాలపై ప్రత్యే అవగాహన సదస్సులను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: మండలంలోని నాచుపల్లి గ్రామంలో మంగళవారం బాల్య వివాహాలపై గ్రామస్థులకు అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామస్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, ఎంపీవో రాము, కార్యదర్శి విఠల్, గ్రామస్థులు, గ్రామ ప్రజలు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 2: జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన ఎస్సీ వర్గానికి చెందిన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అధికారి రజిత తెలిపారు. కుటుంబ ఆదాయం రూ.3 లక్షల కన్నా తక్కువ ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ 113లో ఈనెల 5 వరకు ఆఫ్‌లైన్ ద్వారా సమర్పించాలని తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఎంపికైనటు వంటి అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, ఉచిత వసతి, భోజనం రూ.1500లు విలువైన స్టడీ మెటీరియల్ అందజేయబడుతుందని తెలిపారు. మిగిలిన వివరాలకు 86863 88215 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. కులం, ఆదాయం, ఆధార్, నివాస, స్టడీ సర్టిఫికెట్స్ జిరాక్స్‌లను పెట్టాలని సూచించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ మూర్తి

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 2: బాన్సువాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మహదేవ్ లక్ష్మీనారాయణ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సభ్యులంతా కలిసి బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి, కార్యదర్శిగా ఖలీల్‌లను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా కనకదుర్గాదేవి ఆలయ ఉత్సవం

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 2: పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో నూతనంగా ప్రతిష్ఠించిన కనకదుర్గాదేవి ఆలయ మండలి ఉత్సవ వేడుకలను మంగళవారం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వేదపండితులు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త శంభురెడ్డి హనుమాన్ దీక్షా స్వాములకు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.



తరుణ్ చుగ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గంగారాం

మద్నూర్, ఏప్రిల్ 2: జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంగారాం బీజేపీలో చేరారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ తరుణ్ చుగ్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ కండువా కప్పుకున్నారు. జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 4 సార్లు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ తరుఫున గెలుపొందిన గంగారాం ఆ పార్టీని వీడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించారు. కానీ ఆయనకు కాకుండా లక్ష్మీకాంత్‌రావుకు టికెట్ కాంగ్రెస్ ఇచ్చింది. దీంతో గంగారాం అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం గంగారాం సస్పెండ్ చేసింది. దీంతో ఆయన బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పాపన్నగౌడ్ వర్ధంతి



బీబీపేటలో సర్దార్ పాపన్నకు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం



లింగంపేటలో ..

లింగంపేట, ఏప్రిల్ 2: జిల్లా వ్యాప్తంగా పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. బలహీన వర్గాల ఆత్మ గౌరవ పతాకం పాపన్న గౌడ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అన్నారు. ఆయన లింగంపేట మండల కేంద్రంలోని పాపన్నగౌడ్ విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాపన్న గౌడ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారాగౌడ్, రవిగౌడ్, మనోహర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్‌లతో పాటు సంఘ నాయకులు ఉన్నారు.

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నిజాం కోటలు బద్దలు కొట్టి భూస్వాముల మీద ఒంటరి పోరాటం చేసి గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన మహనీయుడన్నారు. సర్దార్ చేసిన పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రవి, వస్సి సాయిలు, సాయికుమార్, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

పెద్ద కొడప్‌గల్: పేద ప్రజల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం చిరస్మరణీయమని జైగౌడ జిల్లా ఉపాధ్యక్షుడు పండరిగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు కాటేపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పండరిగౌడ్ మాట్లాడుతూ గౌడ కులంలో పుట్టిన పాపన్న చిన్ననాటి నుంచే పోరాటం చేసే ప్రతిభ కల్గి ఉండేవాడని, పేద ప్రజల అభివృద్ధి కోసం గోల్కొండ నవాబులతో పోరాటం చేసిన ఘనత పాపన్నదే అని తెలిపారు. దీంతో పాటుగానే బహుజనుల కోసం పాపన్న అనేక పోరాటాలు చేశాడని, తన దగ్గర పెద్ద సైన్యం లేకున్నా గొల్కొండ కోటపై జెండా ఎగురవేయాలనే తలంపుతో గోల్కొండను పాలించే రాజుతో యుద్ధం చేసి విజయం సాధించి గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన ఘనత పాపన్నదే అని తెలిపారు. బహుజనులందరూ పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, గౌడ సోదరులు రమేష్‌గౌడ్, మొగులాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రామాగౌడ్, బాబాగౌడ్, గంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట: మండలంలోని మందాపూర్ గ్రామంలో మంగళవారం సర్దార్ సర్వాయిపాపన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాగౌడ్, కిష్టాగౌడ్, వెంకట్, స్వామిగౌడ్, నర్సాగౌడ్, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314వ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు కలాలి యాదగిరిగౌడ్, సంఘం నాయకులు కలాలి సురేందర్‌గౌడ్, వంశీకృష్ణగౌడ్, సాయాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరిగౌడ్, బాలాగౌడ్, మహేందర్‌గౌడ్, యాదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలి

● ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 2: గ్యారెంటీలను అమలుచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రచార రథాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగ్యారెంటిలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 100రోజులు దాటినా అమలుచేయలేదన్నారు. కేంద్రంలో సుస్థిరపాలన, వికసిత భారత్ బీజేపీ లక్ష్యమని అందుకే జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు

భిక్కనూరు, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో బాగంగా సోమవారం అర్ధరాత్రి శ్రీ సదాశివ మహంత్ ఉగ్రరూపుడై శ్రీ సిద్ధగిరి సమాధి వద్ద నుండి బ్యాండు చప్పుల్లు, భక్తుల శివనామస్మరణల మధ్య ఆలయానికి వచ్చే కార్యక్రమం ఆద్యాంతం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున తరలివచ్చారు. మంగళవారం తెల్లవారుజామున స్వామివారి విమాన రథోత్సవము కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని విస్మరిస్తారా?

● బాన్సువాడ అసెంబ్లీ ఇన్‌చార్జి కన్వీనర్ భూపాల్‌రెడ్డి

బాన్సువాడటౌన్, ఏప్రిల్ 2: ఏళ్ల తరబడి బీజేపీ పార్టీని కాపాడుతూ వచ్చిన బాన్సువాడ నాయకులపై నిజామాబాద్ బీజేపీ నాయకుల పెత్తనం ఏంటని బాన్సువాడ అసెంబ్లీ ఇన్‌చార్జి కన్వీనర్ భూపాల్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి వచ్చిన నాయకులు పార్టీని తప్పుదోవ పట్టించడమే కాకుండా రాష్ట్ర పార్టీ ఆదేశాలు లేకుండానే కొంతమందికి బాధ్యతలను అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. స్థానిక నాయకులను విస్మరిస్తూ , ఎక్కడి నుంచో వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం స్థానిక బీజేపీ నాయకులను అవమానపరచడమేనన్నారు. కోసం కష్టపడి పనిచేసే వారిని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచుతూ ఇష్టారీతిన నియామకాలను చేపట్టడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర నాయకులను, కోర్ కమిటీ సభ్యులను సంప్రదించకుండా చేపట్టిన నియామకాల విషయం రాష్ట్ర నాయకత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పార్టీ ఎలాంటి నియామకాలు గాని, మార్పులు గాని చేపట్టలేదని పార్టీ పెద్దలు తెలిపినట్లు ఆయన అన్నారు. గతంలో ఉన్న బాధ్యులనే ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కొనసాగించాలని తెలియజేయడం జరిగిందని ఆయన వివరించారు. అనంతరం బాన్సువాడ బీజేపీ నాయకులు సాయిరెడ్డి , ధాకయ్య మాట్లాడుతూ ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గంలో అసెంబ్లీ కన్వీనర్ , కో కన్వీనర్‌లను నియమించలేదని, ఎమ్మెల్యే ఎన్నికల్లో పనిచేసిన కో కన్వీనర్ భూపాల్‌రెడ్డి నూతన కార్యవర్గం ఏర్పడినంతవరకు బాన్సువాడ అసెంబ్లీ ఇన్‌చార్జి కన్వీనర్‌గా కొనసాగుతారన్నారు.

యువకుడి ఆత్మహత్య

దోమకొండ, ఏప్రిల్ 2: మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. దోమకొండకు చెందిన బోరెడ్డి వంశీ (24) అధికంగా మద్యానికి బానిసై, బైక్ కొనివ్వమని తల్లిదండ్రులను అడుగగా వారు తర్వాత కొనిస్తామని చెప్పడంతో మనస్తాపం చెందిన యువకుడు ఇంట్లో దూలానికి తాడుతో ఉరివేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

నూతన నియామకం

నసురుల్లాబాద్, ఏప్రిల్ 2: కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి ఆదేశాల అనుసారం మంగళవారం నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దుర్కి, కాంగ్రెస్ పార్టీ, పునర్నిర్మాణంలో భాగంగా నూతన గ్రామ అధ్యక్షులుగా, ఉడుతల నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా గొర్రె బాలయ్య, మామిడి కృష్ణ కలీం, ప్రధాన కార్యదర్శిగా నూర్ హుస్సేన్, జునైద్, సాయిబాబా, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుప్పాల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, మండల మైనారిటీ అధ్యక్షులు యూసుఫ్, మాజీ సర్పంచ్‌లు, అరిగే సాయిలు, అన్నం సత్యనారాయణ, నారాగౌడ్, సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

● హామీలను నెరవేర్చని కాంగ్రెస్

● ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బీర్కూర్, ఏప్రిల్ 2: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎంపీగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన సరస్వతి రైస్ ఇండస్ట్రీస్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచినా వారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారాస తరఫున ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ బరిలో ఉన్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఆయన వెంట సరస్వతి రైస్ ఇండస్ట్రీస్ ప్రొపరైటర్ అప్పారావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి, ఏప్రిల్ 2: మండలంలోని కన్కల్ గ్రామంలో గత మూడురోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి గుండెపోటుతోమృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. మృతుడి అన్న కాంగ్రెస్ పార్టీనాయకుడు ఏనుగు వెంకట్‌రెడ్డిని దిగులు చెందవద్దని ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని తెలిపారు.



బీర్కూర్‌లో వరి పంటను చూపుతున్న రైతులు

నకిలీ విత్తనాలపై రైతుల ఆందోళన

● నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్

బీర్కూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని గ్రో మోర్ షాపు వారు తమకు నకిలీ విత్తనాలు అండగట్టారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు షాపు సిబ్బందిపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం బీర్కూర్ మండల వ్యవసాయ శాఖ అధికారులకు గ్రోమోర్ షాపు సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బీర్కూర్ మండల కేంద్రంలోని గ్రోమోర్ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయ షాపులో బీర్కూర్‌కు చెందిన సుమారు 300 మంది రైతులు నవంబర్ నెలలో ఆర్‌కే మసూరి వరి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు పండించామన్నారు. 120 రోజుల్లో పంట కోతకు వస్తుందని ఆనాడు షాపు సిబ్బంది తమతో పేర్కొన్నారని చెప్పారు. 120 రోజులు గడిచినా పంట మాత్రం కోతకు రాలేదన్నారు. వరి పంట కంకి రూపంలో పొల్లు పోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 2: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులకు అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఎన్నికల అధికారులు మంగళవారం ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల నిర్వహణ ఈవీఎం, వీవీ ప్యాడ్లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో గుడుంబా స్వాధీనం

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 2: మాచారెడ్డి మండలం సోమర్‌పేట గ్రామంలో టాస్క్‌ఫోర్స్ సీఐ తిరుపయ్య ఆధ్వర్యంలో దాడులు చేసి 8.5 లీటర్ల గుడుంబా(కల్తీసారా)ను పట్టుకున్నట్లు ఎస్పీ సింధూశర్మ తెలిపారు. గ్రామానికి చెందిన నర్సయ్య గుడుంబాను అమ్ముతున్నాడని తెలిపారు. గుడుంబాను తయారు చేసిన నెమలిగుట్ట తండాకు చెందిన హీన వద్ద 200లీటర్ల ముడి సరుకును సైతం స్వాధీనం చేసుకుని పారబోసినట్లు తెలిపారు. ఇద్దరిపై మాచారెడ్డి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వివరించారు. జిల్లాలో ఎవరైన అక్రమంగా గుడుంబా తయారు చేసిన, అమ్మిన చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.



గుడుంబా పట్టుకున్న పోలీసులు

నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

రాజంపేట, ఏప్రిల్ 2: నవోదయ ప్రవేశపరీక్షలో మండలంలోని శివాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు రిశ్వేందర్‌రెడ్డి, నిట్టూరి సాత్విక్‌రావు, శ్రీముద్‌లు ఎంపిక కావడంతో మంగళవారం కలెక్టర్ జితేష్ వి.పాటిల్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 80 మంది విద్యార్థులు ఎంపిక కాగా శివాయిపల్లి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామిని అభినందించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- రజాకార్, ఆడు జీవితం
శాంతి	- ప్రేమలు
ప్రియా 70	- గాడ్జిల్లా ఎక్స్ కింగ్
ప్రియా 35	- ఓ భీం బూష్

బాన్సువాడ

మహేశ్వరి	- టిల్లు స్క్వేర్
వెంకటేశ్వర	- గోట్‌లైఫ్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210



CLASSIFIEDS

CHANGE OF NAME


I, CHINTALA JYOTSNA (OLD NAME) R/O H.NO: 1-12-123/7, SAINAGAR, PRAGATHI NAGAR, VINAYAKNAGAR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY SURNAME AS NAGASUBBARAYUDU JYOTSNA (NEW NAME) W/O CHINTALA KISHAN

AJZ

Classifieds

మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజు... క్లాసిఫైడ్స్



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

కామారెడ్డి : 9985411453